మీ ఓటు...

# కాంగ్రెస్‌కు సమ్మెట పోటు

- తొడకొట్టండి... ఆ శబ్దానికి ప్రభుత్వం కూలిపోతుంది
- జిల్లా ప్రజలకు బాలకృష్ణ పిలుపు
- గోపాలపురం నుంచి ఏలూరు వరకు రోడ్‌షో
- అడుగడుగునా జన నీరాజనం



**గోపాలపురం, జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే:** 'మీరందరూ తొడకొట్టాలి... ఆ శబ్దానికి కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవాలి... మనం తెదేపాకు వేసే ప్రతీ ఓటు కాంగ్రెస్ గుండెలపై సమ్మెట పోటు కావాలి... ఇక నుంచి మీరు పిలవగానే సమరసింహంలా... నరసింహనాయుడిలా... మీముందు కొస్తా... ఈ నెల 23న జరగనున్న ఎన్నికల్లో లోక్‌సభకు, అసెంబ్లీకి రెండు ఓట్లు గుద్దండి... ఆ తర్వాత ప్రతీనెలా 2000 నగదును పొందండి'... శనివారం జిల్లాలో ప్రారంభమైన రోడ్‌షోలో బాలకృష్ణ పేర్కొన్న అంశాలివి. ఆయన ప్రతి మాటకూ జనం నుంచి విశేష స్పందన వచ్చింది. ప్రతీసారి ప్రతీచోట ప్రజల్లోంచి కరతాళ ధ్వనులు లభించాయి. శనివారం ఉదయం గోపాలపురం నియోజకవర్గంలో ప్రారంభమైన పర్యటన పోలవరం, చింతలపూడి, ఏలూరు నియోజకవర్గాల మీదుగా సాగింది. తెదేపా ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అంశాలను పేర్కొన్న ప్రతీ సందర్భంలోనూ జనం నుంచి విశేష స్పందన లభించింది. నగదు బదిలీ పథకం గురించి **(మిగతా 2లో)**




జంగారెడ్డిగూడెం బోసుబొమ్మ సెంటర్‌లో బాలకృష్ణ రోడ్‌షోకు హాజరైన జనసందోహం